REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 శుక్రవారం 20-2-59

# జమీన్ రైతు

సంపుటి 31 : సంస్థాపకులు : స్వర్గీయ నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 8

## భావతరంగాలు

**** మా రాజకీయ పరిశీలకుడు ****

క్రొత్తపార్టీ నామకరణంకూడా జరిగిపోయింది–

'డెమొక్రటిక్ పార్టీ'–అంటే 'ప్రజాస్వామ్యపార్టీ' అన్నమాట.

పార్టీ ఆశయాలు నిర్ణయమైనవి; పార్టీ కార్యనిర్వాహక వర్గం ప్రకటించబడింది–శాసనసభ పార్టీ నాయకునితోసహా!

బయటపార్టీకి లచ్చన్న అగ్రనాయకులు; బొమ్మకంటి సత్యనారాయణ గారు కార్యదర్శి. శాసనసభ డెమొక్రటిక్ పార్టీకి డాక్టరు చెన్నారెడ్డి నాయకులు.

శాసనసభలో ప్రతిపక్ష స్థానాలలో

ప్రతిబింబంగా పరిగణింపబడే భూ సంస్కరణలు; పాపులార్టీకి దగ్గరమార్గమైన మద్య నిషేధం రద్దు; పారిశ్రామిక ఓట్ల బలంగల ప్రభుత్వోద్యోగుల జీతాల పెంపు–యిత్యాది ఆకర్షణీయమైన అంశాలన్నీ వారి కార్యక్రమంలో చేరివున్నవి. పేరులో తప్ప–కమ్యూనిష్టులకు ఎందులోనూ తీసిపోని [illegible], అతిరథ మహారథుల బలం యీ

కాశం కల్పించేట్లులేదు. సమాజం వ్యవసాయంలాంటి విషయాలపై రంగాగారి బహిరంగ విమర్శలను వారు ఆక్షేపించే సూచనలు కనుపించడంలేదు. పైగా రాష్ట్రంలో వారి అనుచరులలో అధికభాగం కాంగ్రెస్‌నుండి వైదొలగినదృష్ట్యా రంగాగారుకూడా పోయే అవకాశం తాముగా కల్పించడం వారికి సమ్మతమున్నట్లులేదు. పార్టీ కార్యదర్శిత్వానికి వారిచ్చిన రాజీనామాను అంగీకరించకుండా, రంగాగారితో సంప్రతించి నిర్ణయించే అధికారం త్రిసభ్యకమిటీకివ్వడంలోని భావం అదేనని మాపూహ. రంగాగారికి యీ స్వేచ్ఛ యివ్వడం యదార్థమైతే, వారు కాంగ్రెస్ నుండి బయటకు పోవలసిన కారణముండదేమో!

దేశ రాజకీయాలలో ఇలా సర్దుబాటైనా;

ఎంత ఆందోళన కలిగిస్తుందో; రంగాగారికి కూడా అంతకంటే ఎక్కువ చికాకు కల్గిస్తుందని మా అభిప్రాయం. డెమొక్రటిక్ పార్టీ ఆవిర్భావం రాష్ట్ర రాజకీయాలలో క్రొత్త పరిణామాలకు దారితీసినట్లే; రంగాగారి రాజకీయ జీవితంలోకూడా ఒక క్రొత్త పరిణామాన్ని తెస్తుందా అని ఊహించే రాజకీయజ్ఞులు లేకపోలేదు. మొత్తానికి చెన్నారెడ్డిపార్టీ రంగాగారిని ఒక కఠినమైన, సంక్లిష్టమైన, సందిగ్ధమైన స్థితిలో పెట్టివేసింది. రంగాగారు దీనినుండి ఎట్లా బయటపడగలరో వేచి చూడవలసి వున్నది.

★

కల్లూరి చంద్రమౌళిగారు కాంగ్రెస్‌నుండి బయటకుపోరనేది వారి పూర్వ వైఖరినిబట్టి నిర్ణయించుకోవచ్చు. సంజీవరెడ్డి గారితో సర్దుబాటుగావడం తప్పితే వారికి మార్గాంతరం లేదు.

★

నూతన పార్టీ నిర్మాణానంతరం సంజీవరెడ్డి గారి వైఖరి ఎలావుంటుందో, దానిమీద

# చెన్నారెడ్డి క్రొత్తపార్టీ

## కాంగ్రెస్‌కేగాకుండా రంగాగారికిగూడా ఒక చిక్కు సమస్యే!

మార్పోవడం, ప్రతిపక్షాలతో శృతికలపడం కూడా సాగిపోయింది. ఇక ప్రత్యేక స్థానాల ఏర్పాటే మిగిలివున్న కార్యం.

★

కాంగ్రెస్‌నుండి వైదొలగి యీ క్రొత్త పార్టీలో చేరినవారు 25 మంది. రామకృష్ణ రాజుగారి నేషనలిస్టు పార్టీనుండి మరొక యిద్దరువచ్చి కలిసారు. స్వతంత్ర సభ్యులిరువురు జతఅయ్యారు. శాసనసభలో మొత్తం డెమొక్రటిక్ పార్టీ బలం యీనాడు 29. కాంగ్రెస్, కమ్యూనిస్టుల తర్వాత శాసనసభలో బలంగలపార్టీ యిదే!

★

శాసనసభలో మొత్తం సభ్యుల సంఖ్య 302. ఒకరు శాసనసభ్యుని మరణంవల్ల ఒకటి ఖాళీయైనది కాబట్టి 301 మిగిలి వుంటాయి. అందులో ఒకరు స్పీకరు. పోతే నికరమైన సంఖ్య 300.

ఇందులో కాంగ్రెస్‌కు 188 మంది సభ్యులున్నారు. కాంగ్రెసేతరులందరూ 112. కాంగ్రెస్ వారిలో సంజీవరెడ్డి వ్యతిరేకులు, ఏనాడైనా బయటపడేవారు కొందరు లేకపోలేదు; అట్లనే కాంగ్రెసేతరులలోకూడా నేషనలిస్టు సభ్యులవంటివారు కాంగ్రెస్‌లో చేరే అవకాశం వున్నది. అందువల్ల కొంతకాలం గడవనిదే, పార్టీల బలాబలాలు నిలకడగా వుండవు. అయితే ప్రతిపక్షాల సంఖ్య పెరగడం వల్ల [illegible] విలువ హెచ్చవచ్చుగాని, కాంగ్రెస్ వీరిచేతిలో పరాజయం పొందే ప్రమాదం కనుచూపు మేరలో లేదు.

★

చెన్నారెడ్డివర్గంవారు ప్రగతిశీలమైన కార్యక్రమాన్నే చేపట్టినారు. అభ్యుదయానికి

క్రొత్తపార్టీకి సమకూరినట్లే!

★

క్రొత్తపార్టీ బలం హెచ్చుతుందా? యథాతథంగా వుంటుందా? దీనికి సమాధానం చాల అంశాలపై ఆధారపడి వుంటుంది.

క్రొత్తపార్టీలోచేరని రంగాగారికి చెందిన సభ్యులు 8 మంది కాంగ్రెస్‌పార్టీలోనే వున్నారు. సంజీవరెడ్డిపై యుద్ధంలో ఇటీవలివరకు చెన్నారెడ్డివర్గంతో చేతులు కలుపుతుండిన కల్లూరు చంద్రమౌళి, వారి అనుచరులు బయటపడలేదు. ఇట్లనే సంజీవరెడ్డి అంటే తీవ్రంగా వ్యతిరేకించేవారు మరికొందరున్నారు. వీరందరి వైఖరి బయటబడనిదే, క్రొత్తపార్టీబలం యిదమిద్ధంగా తేలదు. అయితే వీరుమాత్రం తమసంఖ్య 40 కాగలదని ఆశిస్తున్నారు.

★

రంగాగారికి చెందినవారు ఏనాడైనా కాంగ్రెస్‌నుండి బయటపడకపోరని కొన్నివర్గాలలో ఒక అభిప్రాయం. లచ్చన్న గారి ప్రకటనలలోకూడా ఆ ఆశ కనిపిస్తున్నది. కాని క్రొత్తపార్టీ నిర్మాణంపట్ల తనవైఖరి ఏమిటో రంగాగారు బహిరంగంగా వెలిబుచ్చలేదు.

పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శిగా వుంటూ, భూసంస్కరణలకు సంబంధించి నాగపూరు కాంగ్రెస్ తీర్మానాలను వ్యతిరేకించిన రంగాగారిపై క్రమశిక్షణచర్య జరుపబడుతుందని, అప్పుడైనా వారు యీ క్రొత్తపార్టీకి నాయకత్వం వహించక తప్పదని, వారికిచెందిన సభ్యులబలం వీరికి చెందక పోదని చాలమంది వూహించడం జరిగింది.

కాని, కానవస్తున్న పత్రికా వార్తలనుచూస్తే, నెహ్రూ ప్రభృతులు ఆ అవ

రాష్ట్ర రాజకీయాలలో రంగాగారి పరిస్థితి ఎట్లావుంటుందనేది ప్రశ్న. సంజీవరెడ్డి వ్యతిరేకత అట్లనేవున్నది; వారితో హృదయాలు కలవడం సాధ్యపడే పనిగాదు. రాష్ట్రంలో తనవర్గానికి మూలస్తంభాలనదగినవారు చీలిపోయారు. తన అనుచరులు, అభిమానులు, ఆప్తులు చాలమంది జారిపోయారు. ఈ పరిస్థితుల్లో రంగాగారు ఏడెనిమిదిమంది శాసనసభ్యులతో; మిగిలివున్న కొద్దిమంది అనుచరులతో కాంగ్రెస్‌లోనే వుంటారా? సంజీవరెడ్డితో సర్దుబాటవుతారా? ఇవన్నీ కాలం తేల్చవలసిన ప్రశ్నలు.

క్రొత్తపార్టీ అవతరణ– కాంగ్రెస్‌పార్టీకి

కూడా ఆధారపడి వుంటుంది– క్రొత్తపార్టీ బలం పెరుగుదల తరుగుదల. నేషనలిస్టులను, స్వతంత్రులను కలుపుకొని; క్రొత్తపార్టీలోకి పోకుండా నిల్చిన తన వ్యతిరేకులపట్ల యథాప్రకారం దురుసుతనాన్ని ప్రదర్శించి; కాంగ్రెస్‌ను మరింత శక్తిహీనంచేస్తాడో; లేక తన వ్యతిరేకులను దగ్గరకుచేర్చుకొని బలపడే వివేకవంతమైన చతురతను ప్రదర్శిస్తాడో? చూడవలసి వున్నది.

ఏది ఏమైనా చెన్నారెడ్డిపార్టీ భవితవ్యం సంజీవరెడ్డిగారి భవిష్యత్ వైఖరిమీద ఆధారపడి వుంటుంది.

మలబద్ధకము మిమ్ము క్రుంగదీయు చున్నదా!

**ఆరోగ్య లేహ్యము**

(Registered)

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము' సేవించిన పొద్దుననే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము, పాలుమాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి, రక్తవృద్ధిపరచుచు మెదడును దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. కడుపునొప్పులు, కీళ్లనొప్పులు మలేరియాచలిజ్వరాలకు దివ్యౌషధం. రుచి సువాసన కలిగియుండును.

ప్రతియింట నుండదగిన సంజీవిని!

20 తులముల డబ్బీ 2-0-0 * శాంపిల్ డబ్బీ 0-6-0

అన్ని మందుల షాపులలో దొరకును.

బాబిలాన్‌ఫార్మసి, సుబేదారుపేట - నెల్లూరు




## • చెన్నారెడ్డి - మరొక రాజకీయవేత్త యింతటి 'ఫీట్' యింత అవలీలగా చేయలేడు!
## • ఇందిరమ్మ ముండ్లకంపమీద కూర్చున్నది!
## • డల్లెస్ ఇక చికిత్సాలయంలో తలదాచుకున్నట్లే
## • డిక్టేటర్లంతా నెవిఱ దారిన పోకతప్పదు

చెన్నారెడ్డి తెలివైనవాని తేలాడు. లోగడ తనను రియాక్షనరీ (అభివృద్ధి నిరోధకుడు) క్రింద జమకట్టిన వారందరిచేత పురోగామిగా సర్టిఫికేట్లు పొందినాడు. ప్రథమంలో ప్రోగ్రెసివ్ బొమ్మకంటి యిత్యాదులు తనతో, తనలో కలిసిరి. ఇప్పుడే మురానంతటిని డెమొక్రాట్ - మరియు - సోషలిస్టుగా గుర్తించడానికి మిగిలిన అపోజిషన్ పార్టీలు సిద్ధమైనవి. ఇది చెన్నారెడ్డి సౌభాగ్యం. మరొక రాజకీయ వేత్త యింతటి 'ఫీట్' యింత అవలీలగా చేయజాలడు.

సోషలిస్టులు: 'రండి బాబూ, మాలో వచ్చి కలియండి, ఆహ్వానిస్తున్నాం' అన్నారు. ప్రజాసోషలిస్టులు: 'వచ్చి సోషలిస్టు కుటుంబంలో కలవండి. ఇక తిడవెందుకు? విడిపోయిన మా సోదరులంతా మళ్లీ యిటే వస్తున్నారు గానీ మళ్లీ చిల్లరదుకాణాలెందుకు?' అని ఆప్యాయంగా రిమ్మని పిల్చారు. కమ్యూనిస్టులు: 'ప్రజాస్వామికంగా, సోషలిస్టుగా పురోగమింప దలచి, కాంగ్రెస్ పార్టీ నియంతృత్వ ధోరణికి దెబ్బతీసే మా కష్టానికి మేం స్వాగతమిస్తున్నాము' అన్నారు.

చెన్నారెడ్డి ఈ జోహారులన్ని అందుకుని తేరతేరగా ఆంధ్ర పోకుండా వుండడానికే తనకష్టం కాంగ్రెస్ నుంచి విడిపడి స్వతంత్రంగా నిల్చిందన్నాడు. దీనిభావమేమి తిరుమలేశ?

ఓకొలిని తిరిగి జయభేరి మ్రోగించుకుంటూ కాంగ్రెస్ పార్టీలోకే పోవచ్చును. లేదా ఇతర ప్రతిపక్షాలతో చేయికలిపి ఇంకో ప్రభుత్వాన్ని స్థాపించవచ్చును. ఇందులో ఏదైనా గానీ శేంకట్వం కాదుగదా!

ఏమైనప్పటికీ, చెన్నారెడ్డి - బొమ్మకంటి బృందం విడిపోయినందువల్ల కాంగ్రెస్ చెడలేదు; ఎంతో చెడవలసిన అదివరకే చెడింది. కాని, ఈ బృందం డెమొక్రటిక్ పార్టీ పేరట వ్యవహరిస్తూ, యితర ప్రతిపక్షాలతో సంబంధాన్ని సారంగా కలియడంవల్ల, అధికారంలో వున్నవారు చాల జాగ్రత్త పడడానికి అవకాశం కలిగింది.


దీని పర్యవసానం చూడాం.

• • •

ఇందిరమ్మ ముండ్లకంపమీద కూర్చున్నది. ఆ కంపమీద తాను కూర్చున్నచోట ముండ్లను అణచివేసే మెత్తవున్నమాటనిజం. అంతేగాక ముండ్లమధ్యన రోజాపుష్పాలున్నవి. కాని మిగిలిన ముండ్లన్నీ కన్పిస్తూనేవున్నవి. ఈమె వాటిని మెమ్మదిగా తొలగించవలసివున్నది. దొంగపత్యాలను రద్దుచేయుస్తుంది. మాటలుగాక పనులుచేసేవారిని ఏరి వారికి కొన్ని ఖండితమైన పనులను అప్పగించగలదు.



ఇటీవల భారతదేశంలో పర్యటించి పోయిన ఎడింబరో డ్యూకు (ఎలిజబెత్ రాణి భర్త) సైన్సుమహాసభలో వుపన్యసిస్తున్నారు



ప్రధాని నెహ్రూతోగూడా విమానాశ్రయంనుండి ఢిల్లీ రాజవీధులగుండా పోవడం చిత్రంలో చూడవచ్చు.

# రైతులు అప్పుయిస్తే కావలి-కనుపూరు కాల్వల నిర్మాణం

—o—

### శాసనసభ యీసమావేశంలోనే అవసరచర్య జరుపగలమని ముఖ్యమంత్రి, ఇర్రిగేషఱ మంత్రులు వాగ్దానంజేశారు

—o—

## ఋణసేకరణలో రైతులు పూర్తిగా సహకరించాలె!

9 తేది రాత్రి శాసనసభ్యులు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి గౌరవార్థం నెల్లూరులో విందుచేశారు. ఇర్రిగేషన్ శాఖామంత్రి శ్రీ కె. వి. నరసింగరావుగారుగూడ విందుకు హాజరయ్యారు.

ఆ సందర్భంలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, వంగల్లు కోదండరామరెడ్డి గారలు కావలి–కనుపూరు కాల్వల విషయమై మంత్రులతో ప్రస్తావించారు. డబ్బులేదు అని మంత్రులు సమాధానం చెప్పారు. అందుమీదట సుబ్బారెడ్డిగారు వ్యవసాయ ఋణం క్రింద 1½ కోటి రూపాయలు వసూలుచేసి అప్పుగా ప్రభుత్వానికి డిపాజిటు చేస్తాము, ఆ డబ్బుతో నిర్మించండి అని సూచించినారు. ఆ విధంగా అప్పు యిచ్చేటట్లయితే తప్పక వాటి నిర్మాణానికి పూనుకోగలమని యిద్దరు మంత్రులూ చెప్పారు. సుబ్బారెడ్డి, కోదండరామరెడ్డిగారలు వీటి నిర్మాణానికి ఋణమిచ్చుటకు రైతుల సంసిద్ధతను, శాసనసభ సమావేశంలో తెలియజేసిన ఎడల, దానికి తగిన శాసనాన్ని చేయగలమని మంత్రులు వాగ్దానం చేశారు.

ఇక ప్రభుత్వానికి అప్పు యివ్వవలసిన బాధ్యత రైతులమీద వున్నది. ఎంత త్వరగా యీ డబ్బు వసూలై డిపాజిటు చేయగలిగితే అంతత్వరగా మన ఆశయం నెరవేరే అవ

—తరువాయి 9 వ పేజీలో

నాగపూర్ తీర్మానాలను అంగీకరించే వారితోనే పొత్తుగాని, మిగిలిన వారితో కాదు.


ఇట్టి కార్యక్రమాన్ని అనుసరించడానికి రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ పెత్తందార్లు ఇందిరమ్మ అభిప్రాయాలకు అనుకూలురైన వారుండవలెను. అందువలన, రాష్ట్రాలలో కాంగ్రెస్ పెద్దరికాలలో కొన్ని ముఖ్యమైన మార్పులు రాగలవు.

• • •

సహకార వ్యవసాయం మంచిదేగాని దానిని పకడ్బందీగా సాగించడానికి కావలసిన బృందంలేకుంటే, అధికార్ల హస్తగతమై, ఈ ఉద్యమం నాశాభ్రష్టవుతుందని జయప్రకాశ్ నారాయణగారంటున్నారు. మన దేశంలో యిప్పుడే అభివృద్ధికార్యం కావాలన్నా ఉత్సాహవంతులైన, మనీషులైన, యువతీయువకులవసరం. రాజకీయ పక్షాలెన్ని వున్నా, యిట్టి యువజనమండలిని రంగంలోకి దించడం అవసరమని జయప్రకాశ్ అభిప్రాయం.

దీనిని మనసులో వుంచుకొని కాలోం

—తరువాయి 10 వ పేజీలో



# 'నాకు కనుపూరు కాల్వ కావాలె'

## కాకుటూరువద్ద గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ పలుకరించిన ఒక శతవృద్ధుని కోరిక



'షా' మైకావద్ద గవర్నరు దంపతులు, శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు, శ్రీ పాళెపు దశరథరామిరెడ్డి ప్రభృతులుగూడా చిత్రంలో కలరు

## జిల్లాలో గవర్నరు సంచారం

మూడు రోజులపాటు 4, 5, 6, తేదుల్లో నెల్లూరును, చుట్టుప్రక్క గ్రామాలను, 7 తేగ గూడూరును, షా మైకాను ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, వారి పతీమణి శ్రీమతి లలితాసచార్ సందర్శించారు.

### మున్సిపల్ కౌన్సిలర్లకు సలహా

నెల్లూరు మున్సిపల్ ఆఫీసుకు వెళ్లినప్పుడు అక్కడ కౌన్సిలర్లు శ్రీ వేగూరు వెంకటకృష్ణయ్య శ్రీ రాయప్ప, శ్రీ వి. ఆనంతరామయ్య, శ్రీ చెంగయ్య, శ్రీ పి. వి. సుబ్బారెడ్డిగారలు టౌన్హాలు రోడ్లు, మంచినీరుసరఫరా, దీపములు మురుగునీటి సౌకర్యముల అభివృద్ధిగురించి గవర్నర్‌దృష్టికి తెచ్చారు. ఛైర్మన్ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు మాట్లాడుచూ టోలుగేటు పన్నుల రద్దుకు పరిహారంగా ప్రభుత్వం యిస్తుండిన గ్రాంటుద్వారా, వినోదపు పన్నులో స్థానికసంస్థల వాటాలో వచ్చిన లోటువల్ల నెల్లూరు మున్సిపాలిటీ పోగొట్టుకుంటున్న రు. 40 వేల మొత్తమును పునరుద్ధరించవలెనని, టవునులో పొరంబోకులపై మున్సిపాలిటీకి అధికారం కల్పించాలని కోరారు.

తర్వాత కౌన్సిలర్లనుద్దేశించి గవర్నర్ మాట్లాడుచూ, స్థానికసంస్థల విజయంమీదనే ప్రజాస్వామ్యం భవిష్యత్తు ఆధారపడివుందనీ, తమతమ వార్డులను 15 రోజులకోకసారి సందర్శిస్తూ, తమ వార్డుల అభివృద్ధికి కృషిచేయాలనీ, తమవార్డులలో వినోబాజీ సూచించిన "సర్వోదయపాత్ర"ను పెట్టి యింటింటా సహాయమును సేకరించి ఆర్తులకు, ఆనాథలకు తోడ్పడవచ్చునని కౌన్సిలర్లకు సలహా యిచ్చారు.

ఇదే సమయంలో శ్రీమతి లలితాసచార్ శ్రీ తిక్కవరపు మీనమ్మ హరిజన బాలికల హాస్టలు, సెంట్‌జోసఫ్ ప్రసూతి వైద్యాలయము, అమెరికన్ ఆస్పత్రిని సందర్శించారు.

### అనధికారప్రముఖుల ఇంటర్వ్యూలు

5 తేది మధ్యాహ్నం, కొందరు శాసనసభ్యులు, అనధికార ప్రముఖులు గవర్నర్ గారిని యింటర్వ్యూ చేసి, వివిధ విషయాలపై విజ్ఞప్తులు సమర్పించారు. వారిలో ముఖ్యంగా, సోమశిలప్రాజెక్టు తక్షణ నిర్మాణావశ్యకతనుగురించి శ్రీయుతులు ఆనం సంజీవరెడ్డి, మేనకూరు బలరామరెడ్డిగారలు; కనుపూరు కాల్వగురించి శ్రీ చంగల్వ కోదండరామరెడ్డి; కావలికాల్వగురించి డాక్టర్ కనుమర్ల సుబ్బరామయ్య; ఎవరంటేవారు డాక్టర్లవలె ప్రాక్టీసు చేయకుండా చూడమనీ, కోవూరువంటి తాలూకా కేంద్రాలలో వైద్యాలయాలేర్పరచాలనీ, దుండిగులవారినుండి రైల్వేలైనుకు కొండాయపాళెంనుండి నెల్లూరుగేటువరకు రక్షణ ఏర్పాటు చేయాలని కౌన్సిల్ సభ్యులు డాక్టర్ యం. వి. కృష్ణారెడ్డి; హరిజనాభ్యుదయంగురించి శ్రీ ఏనుగ పట్టాభిరామరెడ్డి, శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మగారలును; గ్రామీణబుణభారం, ధాన్యపు బ్యాంకులు, భూసంస్కరణల గురించి

శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి; నిర్మాణ కార్యకలాపాల యంత్రాలరిగుమతిలో విదేశీ మారకం యిబ్బందులగురించి శ్రీ గునపాటి రామచంద్రారెడ్డిగారు గవర్నర్ గారికి విన్నవించారు. పోలీసు అసమర్థత, శాంతిభద్రతలకు రక్షణలేకపోవుటం, న్యాయశాఖతోసహా అన్ని ప్రభుత్వ శాఖల్లో లంచగొండితనం నైర్మూలనం, యన్. జీ. ఓ.ల జీతాల హెచ్చింపు, ప్రజల సమస్యలపట్ల యన్. జీ. ఓల వ్యతిరేకభావం తదితర అనేక ముఖ్యవిషయాలపై శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు గవర్నర్ గారితో సుదీర్ఘంగా చర్చించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ అప్పారిగారుకూడ గవర్నర్‌ను కలుసుకున్నారు.

మనుబోలు భారతసేవక సమాజ్ కన్వీనర్ శ్రీ రావిపాటి మహానందగారు భారత సేవక సమాజ్ కమిటీ సూచనలమేరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టును పూర్తిగా (కావలి కనుపూరు కాల్వలతోసహా) నిర్మించాలనీ, వివిధ సాంఘిక సేవాసంఘాలకృషి సమన్వయానికి, జిల్లా రాష్ట్రస్థాయిలలో సంఘసేవాబోర్డుల నేర్పరచాలని గవర్నర్ గారికి సూచించారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ... బసవరెడ్డి శంకరయ్య, సి. వి. నరసింహం, పి. రామకోటయ్య శాసనసభ్యులు శ్రీ కాశిం వెంకటరెడ్డి, డాక్టరు జె. ఆర్. కన్నయ్యనాయుడు (ఇరకం) ప్రభృతులుగూడ గవర్నర్‌ను యింటర్వ్యూ చేశారు.

### పల్లెపాడుఆశ్రమ సందర్శనం

నెల్లూరుకు సమీపంలోని పల్లెపాడు

—6 వ పేజీలో

# శ్రీశైలంపల్ల నెల్లూరుకు ఎక్కువ లాభమట!

## సోమశిలమాటలేకుండా; కావలి-కనుపూర్లకు తాము స్వయంగాపూనుకోలేమంటూ ముఖ్యమంత్రి ప్రకటన

### కుల్లూరు పంపింగుస్కీము శంకుస్థాపన- నెల్లూరు నీటి సరఫరాపథక ప్రారంభోత్సవం - రివిన్యూక్రీడలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మూడురోజులపాటు యీ నెల 9, 10, 11 తేదుల్లో నెల్లూరుజిల్లాలో పర్యటించి వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. నీటి వనరులు విద్యుత్ శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుకూడ 9, 10 తేదుల్లో ముఖ్యమంత్రివెంట నెల్లూరులో పర్యటించారు. 10 తేది వుదయం స్థానిక పరిపాలన శాఖామంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య వచ్చి వీరితో కలుసుకున్నారు.

### కుల్లూరు పంపింగుస్కీము శంకుస్థాపన

ఈ నెల 9 తేది సాయంత్రం కల్లూరు పంపింగ్ స్కీముకు, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వేదోక్తంగా శంకుస్థాపనచేశారు.

కుల్లూరు పంపింగుస్కీము ఏమంత పెద్ద ప్రాజెక్టుకాదు. దీని నిర్మాణవ్యయం లక్ష రూపాయలుకూడ మించలేదు. పెన్నానది నుండి గొట్టంద్వారా ఒకటిన్నర మైలు దూరం ఆయిదడుగుల ఎత్తున్న కాలువగుండా నీరు నల్లచెరువుకు పంపుచేయబడుతుంది. 169 ఎకరాల ఆయకట్టుకు పుష్కలంగా నీరందించడమేగాక, 177 ఎకరాలకు అదనంగాకూడా సరఫరా చేయబడుతుంది. ఈ స్కీము ఫలితాలను యీ సంవత్సరం మే నెలలోనే పొందగలుగుతారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ, అనేక పెద్దప్రాజెక్టులకంటేకూడా, సత్వరఫలితాలిచ్చే కల్లూరు పంపింగ్ స్కీము వంటి చిన్న నీటివనర్లనుకూడ ప్రభుత్వం నిర్మిస్తున్నదనీ; కృష్ణనీరు అందనిదే, సోమశిల

ప్రాజెక్టు సంపూర్ణంగాదనీ: శ్రీశైలంప్రాజెక్టు ద్వారా నెల్లూరుజిల్లాలో ఎక్కువప్రాంతం లాభపడగలదనీ; కావలి-కనుపూరు కాల్వల విషయంలో రాష్ట్రప్రభుత్వమే స్వయంగా పూనుకోలేదనీ, ప్లానింగ్ కమీషన్, ఇండియా ప్రభుత్వం ఆమోదించినాడ అందులకవసరమనీ చెప్పారు.


నాటి సభకధ్యక్షత వహించిన ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, ప్రజాలీకా నిర్వాహణకుపరిజలసహకారాన్ని అర్థించారు.

శాసనసభ్యుడు శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డిగారు, సోమశిల నిర్మాణావశ్యకతను నొక్కిచెప్పుతూ, దీనివల్ల నెల్లూరుజిల్లాలోని నాల్గు తాలూకాలేగాక, ముఖ్యమంత్రి ప్రాతినిధ్యంవహించే కాళహస్తి తాలూకాగూడ లాభపడగలదని చెప్పారు.

### నెల్లూరు నీటిసరఫరా స్కీము ప్రారంభోత్సవం

నెల్లూరు నీటికొరతను పూర్తిగాతీర్చి, పట్టణంలో అన్నిప్రాంతాలకు పుష్కలంగా నీరందించగల రు. 41 లక్షల నెల్లూరుసమగ్ర మంచినీటి సరఫరాస్కీముకు, యీ నెల 10 తేది ఉదయం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవంచేశారు. స్థానికశాఖామంత్రి శ్రీ సంజీవయ్య నాటి సభకు అధ్యక్షతవహించారు. ఆసందర్భంలో ముఖ్య

—రెండవ 10 వ పేజీలో

## విషాద గీతిక

శ్రీ సోమారెడ్డి సుందరరామరెడ్డి

శ్రీ శివారెడ్డి

# రామానాయుడుగారి మరణానికి మిత్రకోటి శ్రద్ధాంజలి

గొట్టిపాటి బ్రహ్మయ్య

కటికనేని వెంకటరామారావు

రక్తదాత యస్. వి. నరసింహారావు

సంగం జానకిరామయ్య

కె. ఎల్. సింహా

ఏ. కృష్ణమూర్తి

అమంచర్ల శేషగిరిరావు

పండితారాధ్యుల నాగేశ్వరరావు

పాములపాటి బుచ్చినాయుడు

గుర్రం వెంకటసుబ్బరామయ్య

దిరిశాల వెంకటరమణారెడ్డి

బందరు కాంగ్రెస్‌వాదుల సానుభూతి

## మద్రాసు తొలికాంగ్రెస్ ప్రభుత్వం

(1937 జూలైలో మద్రాసురాష్ట్రంలో రాజాజీ నాయకత్వాన తొలికాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. కె. వి. రెడ్డినాయుడు మంత్రివర్గ నిష్క్రమణం, రాజాజీయం ప్రారంభం ప్రకటనన్ని శ్రీ రామానాయుడుగారు యీక్రింది వ్యంగ్య చిత్రంద్వారా పాఠకుల కందించారు.)

## కొత్తనాయకుని ఆగమనం—

## —పాతనాయకుని పలాయనం



(రాజగోపాలాచారిగారి ప్రవేశం

పదవుల కన్య :- రాజాజీ! దయచేయండి! దయచేయండి!!

ఎన్నాళ్లకెన్నాళ్లకు!!!

పాతవాడు :- ఓయిబాబో! అనలాయన వచ్చాడు.

పి. శ్రీరాములు

బి. సుబ్రహ్మణ్యం

బొందలపాటి శివరామకృష్ణ

డి. యస్. (సొవడా)

నెల్సాన్ కంపెనీ

పింగళి సుబ్బయ్య

గొర్రెపాటి వెంకటసుబ్బయ్య

వేదము వెంకటరాయశాస్త్రి

## శ్రీ రామానాయుడు గారి మరణకాలము

—o—

శ్రీ నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

# జమీన్దార్ల దౌర్జన్యము

## 1937 నాటి మరికొన్ని వ్యంగ్యచిత్రాలు

### జమీన్దారు జబర్దస్తీ

—ఓటియ్యని రైతుగతి!



అప్పో యీ ఓటుబాధ—నిబ్బరించలేనురా ఓరప్పో
దెబ్బలాంటి జమీన్‌పద్ధతి—గొబ్బున మింగేస్తున్నది
ఒక వంకన పన్నుల భారం
ఒక వంకన అప్పుల ఘోరం
ఒక వంకన కోర్టుల నేరం
ఒక వంకన అడవికి దూరం
తికమకలై నాకొంపగోడి—సకలం పోతున్నదిరాబాబో

### జమీన్‌రైతు ఏడుపులు



ఏర్వాక సాగించ ఎద్దులేకేడ్వ—ఆదునుకు విత్తనం బండకేడ్వ
కొంపలో గింజలు కూటికి లేకేడ్వ—భార్యమానముగావ బట్టకేడ్వ
ఈసారి పన్నైన ఇచ్చుకో లేకేడ్వ—పనిబాటలోళ్ల తిప్పలకు నేడ్వ
గతసాలు బాకీలు గడువుమించుటకేడ్వ—నాముగింజలతీర్వ రామికేడ్వ
ఇన్ని యేడ్పులు నన్నుమ్రింగి వేయుచుండ
పాతముబ్రాలబావతు పాడుద్రి
అములు బరువంగ వారంటు నందజేసె
కటకటా!! ఎన్నియేడ్పుల గడువగలను.

### రైతుల్లో ఐకమత్యముంటే!

చిటి తప్పాగయ్యో! చీమలన్ని చుట్టుకునేటప్పటికి
ఇంతపెద్దపాము నేరెళ్లబెట్టిందే!




"బలవంతుడ నాకేమని
పలువురతో నిగ్రహించి పలుకుటమేలా?
బలవంతమైన సర్పము
చలిచీమల చేతజిక్కి"

